క్లుప్తంగా

కిట్స్‌లో ఫ్రెషర్స్‌డే హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థులు


హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సెకండీయర్ విద్యార్థులు శనివారం ఫస్టీయర్ విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కె.రవీంద్రబాబు, హ్యుమ్యానిటీస్ విభాగాధిపతి రాజేశ్వర్‌రావు, రిజిస్ట్రార్ వెంకటయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

చిగురుమామిడి: అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించిన నిర్మించాలని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత కోరారు. శనివారంమండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సయ్య, డీఈ రవిప్రసాద్, సర్పంచ్ ఐక్కుల రవీందర్, ఉపసర్పంచ్ ముంజ శిరీష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుమామిడి అంజయ్య, వార్డుసభ్యులు మహేందర్, రవీందర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ.షరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం


కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి శ్రీవెంకటాద్రినగర్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ వేంకటేశ్వరస్వామి, పద్మావతి, గోదాదేవి సమేత తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వేదపండితులు హరికృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యులు వేద మంత్రోచ్చరణలతో కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా, ఆలయ కమిటీ సభ్యులు పూల్లూరి శ్రీనివాస్, శివనాథుని కిషన్, ఐత రమేశ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న రూరల్‌సీఐ జనార్దన్

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి గుట్టపై శనివారం జాతర ఏర్పాట్లను హుజూరాబాద్ రూరల్‌సీఐ జనార్దన్ పరిశీలించారు. ఆదివారం పౌర్ణమి సందర్భంగా మత్స్యగిరీంద్రస్వామి జాతరకు భక్తులు వేలాదిగా తరలివచ్చి దర్శనం చేసుకుంటారు. జాతరకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. చైర్మన్ మల్‌హాల్‌రావు, సర్పంచ్ కిషన్‌రావు, ఎస్సై చంద్రశేఖర్, దర్మకర్తలు ఉన్నారు.

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి


డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎంవీఐ సిరాజ్

హుజూరాబాద్: బస్సు ఎక్కే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఎంవీఐ సిరాజ్ ఉర్ రహమాన్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్లకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలకు లోబడి వాహనాలను నడపాలన్నారు. డ్యూటీ సమయంలో మద్యపానం, దూమపానం చేయరాదన్నారు. వేగంగా బస్సులు నడిపి ప్రమాదాలకు గురికావొద్దని సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

శిథిల భవనాలకు మహర్దశ



దేవంపల్లి గ్రామ పంచాయతీ భవనం

మండలాలు	సంఖ్య	నిధులు
ఇల్లంతకుంట	15	20 లక్షలు
బెజ్జంకి	07	20 లక్షలు
గన్నేరువరం	11	20 లక్షలు
తిమ్మాపూర్	10	20 లక్షలు
మానకొండూర్	12	20 లక్షలు
శంకరపట్నం	12	20 లక్షల

- నియోజవర్గ వ్యాప్తంగా 58 పంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు
- తొలగనున్న ఇరుకు గదుల ఇబ్బందులు
- ఆనందం వ్యక్తంచేస్తున్న పంచాయతీ పాలకవర్గాలు
- ఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులు మంజూరు

మానకొండూర్: శిథిలమైన గ్రామపంచాయతీ భవనాలకు మహర్దశ పట్టనుంది. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనాలతో పాలకవర్గాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. పురాతన భవనాలు, ఇరుకైన గదులు, వర్షంనీటితో ఇబ్బందులు పడుతూ పాలన సాగించారు. నూతన గ్రామపంచాయతీ భవనాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎన్నోమార్లు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా నిధులు మంజూరు కాకపోవడంతో నిరాశ నిస్పృహలకు గురయ్యారు. ఎట్టకేలకు ఇటీవలే నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీ భనాలకు ఉపాధిహామీ పథకంలో నిధులు మంజూరు కావడంతో పాలకవర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. శిథిలమైన భవనాలే కాకుండా కొత్తగా ఏర్పాటైన గ్రామాల్లో సైతం పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తుండడంతో అక్కడి పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోనే భారీగా మానకొండూర్ నియోజకవర్గంలో జీపీ భవనాలకు నిధులు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నారు.

జీపీ భవనాలకు నిధులు

నియోవర్గ వ్యాప్తంగా 67 గ్రామ పంచాయతీల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున రూ.134 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో నియోవర్గవ్యాప్తంగా 19 నూతన గ్రామ పంచాయతీలకు కూడా భవనాలు మంజూరయ్యాయి. నూతన హంగులతో విశాలమైన గదులతో, సమావేశాలకు, అనుకూలంగా గదుల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలు నూతన జీపీ భవనాల ఏర్పాటుకు స్థలసేకరణ, పనులు ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గవాప్తంగా పలు గ్రామపంచాయతీలకు శంకు స్థాపనలు చేసి పనులు ప్రారంభించారు.

ఇరుకు గదులతో ఇబ్బందులు



మా గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మించి చాలా ఏళ్లైంది. ఒకే గదితో పాలన ఇబ్బందిగా మారింది. కార్యదర్శి, కారోబార్, పంచాయతీ పాలకవర్గం ఇరుకు గదిలో పనులు చేస్తూ చాలా ఇబ్బందులు పడ్డాం. వర్షం వస్తే భవనం ఉరుస్తోంది. ఫర్నిచర్ తడిసిపోతోంది. సమావేశాలు, గ్రామసభలు ఆరుబయటే నిర్వహిస్తున్నాం. నూతన గ్రా మపంచాయతీ భవనం ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే పనులకు శంకుస్థాపన చేశారు. సంతోషంగా ఉంది.

– రమ, సర్పంచ్, దేవంపల్లి

కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి


జమ్మికుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థులు


హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న వైద్యాధికారి


మాట్లాడుతున్న వైద్యాధికారి ధర్మానాయక్

హుజూరాబాద్/జమ్మికుంట/చిగురుమామిడి: హుజూరాబాద్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు కేన్సర్ వ్యాధి నిర్మూలన, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కేన్సర్ వ్యాధి సోకే విధానం జాగ్రత్తలపై వివరించాలన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లిలో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కేన్సర్ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సనా జవేరియా సలహాలు, సూచనలు అందించారు. బరువుతగ్గడం, అలసట, నొప్పి, తీవ్ర రక్త స్రావం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలని చిగురుమామిడి వైద్యాధికారి ధర్మానాయక్ అన్నారు. చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కేన్సర్ డే సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేకల నవీన్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ సాంబయ్య, వైద్యసిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు


హుజూరాబాద్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- బల్మూరి వెంకట్‌ను విడుదల చేయాలని ధర్నా, రాస్తారోకో
- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

హుజూరాబాద్/ఇల్లందకుంట/జమ్మికుంట/సైదాపూర్: కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ శనివారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ.. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బల్మూరి వెంకట్ ఎస్సై, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో రన్నింగ్‌లో అర్హత పొందిన అభ్యర్థులను మెయిన్స్ పరీక్షలకు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు, నిరుద్యోగులకు 4 సం'' నిరుద్యోగ భృతి, అన్ని ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బల్మూరివెంకట్ అసెంబ్లీ ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్ట్‌చేసి 24 గంటలు గడుస్తున్నా విడుదల చేయలేదన్నారు. బల్మూరి వెంకట్‌ను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. జమ్మికుంటలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకన్న, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఇమ్రాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆందోళన చేపట్టారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో వరంగల్–కరీంనగర్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ధర్నాతో రహదారిపై వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

సైదాపూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తంచేశారు. శనివారం సైదాపూర్ బీజేపీ మండల కార్యవర్గ సమావేశం గుండ్లపల్లిలో మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండు దఫాలుగా బీఆర్ఎస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ పెట్టాడన్నారు. ఈనెల 10 నుంచి 25 వరకు గ్రామగ్రామాన బీజేపీ కార్యక్రమం నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాంగోపాల్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డి, హుస్నాబాద్ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జున్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మా శ్రీరాంచక్రవర్తి, సర్పంచ్ వీరమల్ల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు జిల్ల మల్లేశం, విజయ, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మునిగంటి సంతోష్, దళితమోర్చా మండల అధ్యక్షుడు మాడెపు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా మేళా


దుస్తులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

కరీంనగర్ కల్చరల్: చేనేత వస్త్రాలకు ప్రజలకు నుంచి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద రాజరాజేశ్వర కల్యాణ మండపంలో శ్రీకళాభారతి వారు జనవరి 21న హస్తకళా మేళా ప్రారంభించారు. ఈ నెల 15 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి వరకు చేనేత వస్తువుల ప్రదర్శన కొనసాగుతోంది. ఇందుకోసం 50కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒకేచోట అన్నిరకా ల దుస్తులు, హస్తకళా సామగ్రి తక్కవ ధరల్లో లభిస్తుండటంతో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి, కొనుగోలు చేస్తున్నారు.

ఇసుక రీచ్‌లు నిలిపివేయాలి

- జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి
- రైతులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత


రైతులతో కలిసి వినతిపత్రం ఇస్తున్న సమ్మిరెడ్డి

వీణవంక: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు లోబడి ఇసుక కాంట్రాక్టర్లు వ్యవహరించడంలేదని, పర్యావరణ అనుమతులు లేనందున కాంట్రాక్టర్లు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని జమ్మికుంట మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కోరారు. ఈమేరకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులతో కలిసి తహసీల్దార్ రాజయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం రైతులతో కలిసి మాట్లాడారు. వీణవంక మండల వ్యాప్తంగా ఆరు ఇసుక రీచ్‌లు ఉన్నాయని వీటిపరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణకు తెరలేపారని ఆరోపించారు. జేసీబీతో ఇసుక తవ్వకాలు చేపడుతుండడంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టి ఎడారిగా మారే ప్రమాదం ఉందని, పంటలు పండే పరిస్థితి లేదన్నారు. ప్రజాప్రతినిధులను లోబర్చుకుని అడ్డగోలుగా వారికి ముడుపులు అప్పజెప్పి ఎదురు తిరిగిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక క్వారీలు నిర్వహించాలని లేనియెడల రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు మేకల శ్రీనివాస్‌రెడ్డి, నంది సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వీరేందర్, అనిల్, కుమార్ తదితరులు ఉన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గంగాధర: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని గర్శకుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు పనులు ప్రారంభించారు. దళిత కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించే పనులకు, పద్మశాలీ సంఘం భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు, బీసీ కాలనీలో రూ.20 లక్షలతో, చర్చి వద్ద రూ.10లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచు ఆలువాల నాగలక్ష్మి, ఎంపీటీసీ రజిత, నాయకులు తిరుపతి, రమేశ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పులకించిన సింగాపురం


రథంపై ఊరేగుతున్న ఉత్సవ మూర్తులు

హుజూరాబాద్‌రూరల్: వెంకన్న బ్రహ్మోత్సవాలతో సింగాపూర్ గ్రామం పులకించింది. మండలంలోని సింగాపూర్‌లో శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు రెండోరోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సరోజినీ దంపతులు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, డాక్టర్ రవి, ఆలయ కమిటీ సభ్యులు వొడితల కిషన్‌రావు,శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్, కౌశిక్ ప్రణవ్, ఇంద్రనీల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యుడు కటంగూరి రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ పేరాల గోపాల్‌రావు, తుమ్మల శ్రీరామ్‌రెడ్డి, కేదిరి గోపాల్‌రెడ్డి, కిట్స్ ప్రిన్సిపాల్ శంకర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


బాధితునికి చెక్కు అందజేస్తున్న నాయకులు

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన దూడలక్ష్మి భర్త సాంబయ్యకు బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాడ గౌతమ్‌రెడ్డి శనివారం బాధితునికి సీఎం సహాయనిధి చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి, అబ్బిడి తిరుపతిరెడ్డి, కంకణాల సురేందర్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, చదువు సాయిరెడ్డి, కొక్కుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మానసాదేవి అమ్మవారిని దర్శించుకున్న సుజాతరెడ్డి


కానుక అందజేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీ మానసాదేవి అమ్మవారిని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, అమ్ము స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.సుజాతరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయకమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. బద్దం వెంకట్‌రెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యాదాద్రికి మహిళా సంఘం సభ్యులు



జెండా ఊపి బస్సులు ప్రారంభిస్తున్న సర్పంచ్

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌కు చెందిన మహిళా సంఘం సభ్యులు 200 మందిని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బయల్దేరారు. సర్పంచ్ రావుల రమేశ్ సొంత ఖర్చులతో మూడుబస్సుల్లో వీరిని యాత్రకు తరలించారు. ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు తాజొద్దీన్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు గట్టయ్య యాదవ్, కనకయ్య యాదవ్, సీఏలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్ విజయవంతం చేయాలి

సైదాపూర్: హుస్నాబాద్‌లో ఈనెల 12న నిర్వహించే హాఫ్ మారథాన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని హుజూరాబాద్ రూరల్ సీఐ జనార్దన్, ఎస్సై ఆరోగ్యం కోరారు. శనివారం మండలకేంద్రంలో పేర్ల నమోదుకు లింక్‌ను విడుదలచేశారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో సిద్దిపేట సీపీ శ్వేత ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్ మూడో విడతలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సైదాపూర్ ఇన్‌చార్జి గాడెపాక కుమార్‌రాజా, వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కూతురు విద్యాసాగర్‌రెడ్డి కృష్ణమూర్తి ఉన్నారు.